




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మార్చి 10,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# మారుతున్న నేరాలకు తగ్గట్టుగా



## పోలీసింగ్

### సైబర్ నేరాలు, డ్రగ్స్ ముప్పును ఎదుర్కొనేలా వ్యవస్థ మారాలి

**ఆటోమోడ్‌లో పనిచేస్తే సమాజానికి ప్రమాదమని హెచ్చరిక**

**పనితీరు ఆధారంగా పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు**

హైదరాబాద్: మారుతున్న కాలానికి అనుగుణంగా నేర స్వభావం కూడా వేగంగా మారుతోందని, సైబర్ నేరాలు, డ్రగ్స్ అక్రమ రవాణా వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసింగ్ వ్యవస్థలో మార్పులు అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు ముందుగా ఆశ్రయించేది పోలీసులనే అని, సమాజంలో పోలీసులు సంపాదించిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మరింత పెరిగిందన్నారు. సోమవారం తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్2026' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. పోలీసులు ఆటోమోడ్‌లో పనిచేయడం సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు. మారుతున్న సాంకేతికత, నూతన నేర విధానాలకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు కీలకమని సీఎం పేర్కొన్నారు. శాంతిభద్రతలు బలంగా ఉన్న రాష్ట్రాల్లోనే పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణలో మంచి శాంతిభద్రతల పరిస్థితుల వల్లే అనేక అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. దేశం స్వాతంత్ర్య శతాబ్దోత్సవాల నాటికి తెలంగాణ సాంకేతికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పోలీసు విధుల్లో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, అయితే వాటిని త్వరగా పరిష్కరించేందుకు తొందరపడకుండా సమస్య మూలాన్ని అర్థం చేసుకోవాలని సీఎం సూచించారు. సమస్యను సరిగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం దొరికినట్టేనని చెప్పారు. కింది స్థాయి సిబ్బందికి కూడా సమస్యలను అర్థం చేసుకునే సమయం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖలో పనితీరు ఆధారంగా అధికారులను తాను ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరించుకున్నానని సీఎం వెల్లడించారు. అదే ఆధారంగా పోస్టింగ్‌లు ఇస్తున్నామని తెలిపారు. ఎలాంటి పైరవీలు లేకుండా గత రెండేళ్లలో దాదాపు 90 శాతం పోస్టింగ్‌లు పారదర్శకంగా ఇచ్చామని చెప్పారు. పోలీసింగ్‌లో అవసరమైన మార్పులు, కొత్త చట్టాలు వంటి అంశాలపై చర్చించేందుకు ప్రతి ఏడాది పోలీస్ ఆఫీసర్స్

(మిగతా 2వ పేజీలో)



# ఉద్రిక్తతలు తీవ్రం

- ఇరాన్‌లో కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు
- లెబనాన్ దక్షిణ గ్రామాల్లో బాంబుల దాడులతో భయం
- ఇరాన్ నుంచి క్షిపణి ప్రయోగాలు..
- టర్కీ అడ్డుకున్నట్లు ప్రకటన



టెల్‌అవీవ్/దుబాయి: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ భారీ ఎత్తున వైమానిక దాడులు

(మిగతా 2వ పేజీలో)




# ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

- సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు
- ప్రజలకు మీరున్నారనే ధైర్యం ఇందుకు కారణం
- నేరాల తీరు మారి.. సైబర్ క్రైమ్ పెరిగింది
- నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి
- పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామోతెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు.

2లో

# కవితకు మళ్లీ నోటీసులు!

లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..

కవిత సహా 23 మందికి నోటీసులు



2లో



# రైతుబంధు నిలిపి 'రాహుల్ బంధు' తెచ్చారు: కేటీఆర్

- రైతులకు ఇవ్వాల్సిన డబ్బు ఎక్కడికి వెళ్తుందో చెప్పాలి
- ఎన్నికల హామీలు అమలు కాలేదని కాంగ్రెస్‌పై దాడి
- సిరిసిల్లలో మున్సిపల్



## సిలిండర్ బుకింగ్‌లో కీలక

# ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా

దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు

**లెబనాన్, ప్రభాత సూర్య :** ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది.





2లో




2లో

## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

- రాజ్యసభ సభ్యులుగా తెలంగాణ నుంచి ఎన్నికైన వేం, అభిషేక్ సింఘ్వీ
- ఇద్దరికీ ధృవపత్రాలు అందించిన రిటర్నింగ్ అధికారి
- సమస్యలను పరిష్కరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్న వేం నరేందర్

## రామగుండం ప్రాజెక్టుకు పీపీఏ చేయాలి

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- ఎన్టీపీసీ రెండో దశ విద్యుత్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వాలని సూచన
- బొగ్గు సమీకరణకు సంస్థకు స్వేచ్ఛ కల్పించాలని విజ్ఞప్తి
- రాష్ట్ర విద్యుత్ అవసరాల దృష్ట్యా ముందడుగు వేయాలని లేఖ



# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని

## భువనగిరి మహాధర్నా

## పల్లగొర్ల మోదీ రాందేవ్

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్ ) మార్చ్ 09:

గాంధీ విగ్రహాలు కాదు విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వాలి

రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50వేల కోట్లు నిధులు కేటాయించాలి



భువనగిరి విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వేల మంది విద్యార్థులతో భువనగిరిలో మహా ధర్నా.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీఆర్.కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, గుండెబోయిన శంకర్, వేముల అనిల్, సాయిఆధ్వర్యంలో భువనగిరి బాయ్స్ గవర్నమెంట్ కాలేజ్ నుంచి బయటకు వచ్చి రోడ్డుపై మహా ధర్నా రాస్తారోకో చేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 9000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి,వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికి డబ్బులు ఉంటాయి ప్రభుత్వం దగ్గర మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక పరీక్షల సమయంలో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తాం సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50 వేల కోట్లు కేటాయించాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్స్‌కు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బుకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు రానున్న బడ్జెట్లో విద్యార్థులకు 50 వేల కోట్లు నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్,ఉడతల సాయి, ఎడ్ల మహాలింగం, దీపక్,ఉదయ్, ఆర్యన్,మానస, ఉదయ్ శ్రీ, రమాదేవి, వినూత్న, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

## సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 09




వంట గ్యాస్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని, గ్యాస్ ధరలతో సామాన్యుడిపై గుది బండ అని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోనిసోమవారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ఉజ్వల వంటి సంక్షేమ పథకాల విజయం అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడా విడిచిపెట్టకుండా గృహ అవసరాల గ్యాస్ వినియోగదారులపై 60 రూపాయలు గ్యాస్ సిలిండర్ ధర పెంపు క్రూరమైనదని విమర్శించారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరపై పెంచిన 115 రూపాయల పెంపు కూడా చివరికి వినియోగదారులపై పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్య అవసర ధరల పెరుగుదల క్షీణిస్తున్న వాస్తవ ఆదాయాలతో కుంగి పోతున్న మధ్యతరగతి, శ్రామిక, ప్రజలపై ఈ గ్యాస్ ధరలు పెంపు మరింత భారాన్ని మోపుతాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను ఆదాని, అంబానీ, లాంటి కార్పోరేట్లకు, ధారాధత్వం చేస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర ప్రభుత్వం విధానాలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. గ్యాస్ సిలిండర్లపై పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని వదులుకోవడానికి ప్రభుత్వం నిరాకరించడం వారి ప్రజా వ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని విమర్శించారు. పచ్చిమాసియా యుద్ధ వివాదం ఈ గ్యాస్ ధరల పెంపునకు కారణమని మోడీ ప్రభుత్వం సమర్ధించుకోవడం దాన్ని స్వయంకృత అపరాధాన్ని కప్పిపుచ్చుకోవడానికి క్రూరమైన ప్రయత్నం తప్ప మరొకటి కాదని అన్నారు. నిజానికి ఇది ట్రంప్ ప్రభుత్వ యుద్ధోన్మాద విధానాల ముందు మోడీ ప్రభుత్వం లొంగిపోవడం దేశ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికా ఆధిపత్య ప్రయోజనాలకు సేవ చేయడానికి మోడీ ప్రభుత్వ సంసిద్ధతను ప్రతిబింబిస్తుందని విమర్శించారు. ఈ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ, ఈ ఇంధన ఆధారిత ద్రవయోల్బణం రెండు వైపులా పదను గల కత్తిలాంటిదని విమర్శించారు. ఇది ఇంట్లో వండిన ఆహార పదార్థాల ధరను పెంచుతూ ఇప్పటికే తగ్గిపోతున్న వాస్తవ ఆదాయాలతో కృంగిపోతున్న మధ్యతరగతి, శ్రామిక, ప్రజలకు అవసరమైన వస్తువుల ధరలను పెంచుతుందని అన్నారు. ఈ పెంపును సామాన్యుడిపై ప్రత్యక్ష దాడి గా సిపిఎం పార్టీ ఖండిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ ధరలను తగ్గించాలని, పశ్చిమాసియా, సంఘర్షణను తన సొంత అపరాధాన్ని కప్పిపుచ్చుడానికి ఉపయోగించడం మానేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధర పెంపు చర్యను ప్రతీకటించడానికి ఆర్థిక, సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వం దౌత్యపరమైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఉంటే ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వా రీ రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, తూర్పునూరు మల్లేశం, ఎండి రేష్మ ,భావండ్లపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, చికూరు ఈ దయ ,గుణముని ఐలయ్య, మోగదాల రాములు, పెంటయ్య ,పాల్గొనడం జరిగింది..

# పోలీసులూ జాగ్రత్త..! తెలంగాణలో అధికార విపక్షాల నుంచి వార్నింగ్స్..




పోలీసులూ జాగ్రత్త.! చట్టాన్ని విస్మరించొద్దు. అలాగని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు. వీటిల్లో ఏ ఒక్కటి జరిగినా మీ పోస్టింగ్ ఊస్టింగేనంటూ తెలంగాణలోని అధికార, విపక్ష పార్టీలు స్వీట్ వార్నింగ్ ఇస్తున్నాయి. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అధికారులపై కామెంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ.. ఈ రాజకీయ స్వీట్ వార్నింగ్‌లకు కారణమేంటి?పోలీసులూ జాగ్రత్త.! చట్టాన్ని విస్మరించొద్దు. అలాగని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు. వీటిల్లో ఏ ఒక్కటి జరిగినా మీ పోస్టింగ్ ఊస్టింగేనంటూ తెలంగాణలోని అధికార, విపక్ష పార్టీలు స్వీట్ వార్నింగ్ ఇస్తున్నాయి. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అధికారులపై కామెంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ.. ఈ రాజకీయ స్వీట్ వార్నింగ్‌లకు కారణమేంటి? పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీస్ అధికారుల్లో ఎవరు ఏంటో తనకు తెలుసన్నారు. అధికారుల ప్రొఫైల్‌ను మూడు కేటగిరీలుగా విభజించుకున్నానని వివరించారు. దీని ఆధారంగానే ఎవరికి ఏ బాధ్యతలు ఇవ్వాలో నిర్ణయిస్తామన్నారు. పోలీసుల బదిలీలు, పోస్టింగ్‌ల విషయంలో.. పైరవీలు.. రాజకీయ జోక్యం ఏమాత్రం లేదన్నారు సీఎం రేవంత్. పోలీసులందరి డేటా తన దగ్గర ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఎవరికి ఏ పోస్టింగ్ ఇవ్వాలో ఆ డేటా ఆధారంగానే డిసైడ్ చేస్తానని అన్నారు. పోలీసులు కూడా పక్కాగా డేటా మెయింటైన్ చేయాలని అన్నారు.పోలీసులు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించకపోతే.. పోస్టింగులు ఆశించవద్దంటూ సీఎం రేవంత్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఇక.. విపక్షాలు సైతం పోలీసులను టార్గెట్ చేస్తూ వార్నింగ్ ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అధికారపార్టీతో కలిసి కుయుక్తులు చేస్తే.. తర్వాత తాము వచ్చాక తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటూ బహిరంగంగానే బీఆర్ఎస్ నేతలు వార్నింగ్ ఇచ్చారు. మొత్తంగా.. అన్ని రాజకీయ పార్టీలు, పోలీసులే టార్గెట్‌గా కామెంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.



## రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికల బరిలో నిలిచిన న్యాయవాది రంగా ప్రవీణ్ కుమార్

## ప్రణవ పీఠాధితి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవుల ఆశీర్వాదం తీసుకుంటున్న ప్రవీణ్ కుమార్

ఎల్బీనగర్ 9 మార్చి న్యాయవాద సంఘం ఎన్నికల సందర్భంగా న్యాయవాది రంగా ప్రవీణ్ కుమార్ రంగారెడ్డి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గా ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా నామినేషన్ ఫైల్ చేస్తున్న ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవుల ఆశీర్వాదం తీసుకున్న ప్రవీణ్ కుమార్ గురుదేవుల ఆశీస్సులతో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు .



## పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 9 : పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని, భయాన్ని వీడి పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం సాధించవచ్చని స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను తెలిపారు. సోమవారం వైదేహి డాల్ఫిన్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ భారతి గారితో కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమార్ షాను మాట్లాడుతూ, గత ఏడాది కాలంగా విద్యార్థులు చేసిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కే సమయం వచ్చిందన్నారు. ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలను భయంగా కాకుండా తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశంగా భావించాలని సూచించారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో సమాధానాలు రాయాలని, తమ శ్రమపై నమ్మకం ఉంచుకుంటే విజయం తప్పకుండా వరిస్తుందని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.



## కళ్యాణ మహోత్సవం ప్రాంగణాన్ని దేవాలయ కమిటీ సభ్యులతో పరిశీలించిన.. మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 09

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,ఈనెల 15వ తేదీన జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవం ప్రాంగణాన్ని దేవాలయ కమిటీ సభ్యులతో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా బాలాజీ రామకృష్ణ దేవాలయం కమిటీ వారు ఈ నెల 15వ తేదీన నిర్వహించడం జరుగుతుంది.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని యొక్క కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని అన్నారు. భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను దేవాలయ కమిటీ నిర్వహిస్తుందని అన్నారు. పరిశీలించిన వారిలో స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..



## మోత్కూరు కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ ఆత్మీయుల సన్మానం

వార్తా మిర్రర్ మోత్కూరు మార్చి10

మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తొమ్మిదో వ వార్డు కౌన్సిలర్ ను ఇటీవల స్థానిక వార్డు కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనను అభినదిస్తూ ....శ్రీకాంత్ గౌడ్ గెలుపుకై సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడువెంట జనాగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

కల్వకుర్తి, మార్చి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:–

మాదారం శివారులో సోమవారం విద్యుత్ షాక్ తగిలి ఒక ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎల్లికట్ల గ్రామానికి చెందిన ఆవుల జంగయ్యకు చెందిన ఆవు మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లింది. ఈ సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఆవు మృతి చెందింది. ఆవు మృతితో తన జీవనాధారం కోల్పోయానని రైతు జంగయ్య వాపోయాడు. ప్రభుత్వం తనకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరాడు.






# చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...

చందానగర్ వార్త మిర్రర్ : చందానగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎస్ హెచ్ ఓ విజయ్ శంకర ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగినులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎస్ఐ సంధ్య గొట్టిపర్తి, మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి, నరసమ్మ, స్వప్న, నవనీత, పుష్పలీల, పెంటమ్మ, అరుణ, చైతన్య, జయమ్మ, తులసి, యాదమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఆంజనేయులు, ఖ్వాజా మొయినుద్దిన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# లోక కళ్యాణం కోసం హిమాలయాల్లో పులసాని అరవింద్ రెడ్డి తపస్సు

### - రాచకొండ లోని బ్రీత్ మౌంటెన్ రిట్రీట్ ఆధ్యాత్మిక కేంద్రంలో అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం లోక కళ్యాణం కోసం బ్రీత్ మౌంటెన్ రిట్రీట్ ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకుడు పులసాని అరవింద రెడ్డి హిమాలయాల్లో తపస్సు ప్రారంభించారు. ఆయన జన్మదిన వేడుకలు రాచకొండలోని బ్రీత్ ఆశ్రమంలో సోమవారం నిర్వహించారు. మానవాళి సుఖశాంతుల కోసం, అరవిందుని సిద్ధాంతాల అమలు కోసం ఆయన చేపట్టిన తపస్సు విజయవంతం కావాలని ప్రార్ధనలు చేశారు. బ్రీత్ ఆధ్యాత్మిక కేంద్రం మేనేజర్ సలాం ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య సంఘం నాయకులు చింతల రవికుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

### - కృష్ణ గోపాల్ సేవా సమితి నాయకులు

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధివనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చింతల రవి కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి మెమెంటో అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు పవన్ కుమార్ అగర్వాల్, సమితి సభ్యులు ఈ సందర్భంగా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ చింతల రవికుమార్ వనస్థలిపురం ప్రాంతంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన నేనున్నానని ముందు నడిచే నాయకుడని వారిని కొనియాడారు, ఈ ప్రాంత అభివృద్ధిలో చింతల రవన్న పాత్ర ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా మరియు ఈ సి సభ్యుడు పాక సతీష్ యాదవ్ కూడా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చింతల రవికుమార్ మాట్లాడుతూ వనస్థలిపురం ప్రాంతంలో కృష్ణ గోపాల్ సేవ సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు నేను నిత్యం చూస్తున్నానని. మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా గొప్ప మనసుతో అనాధ వృద్ధుల, పిల్లల, ఆలయానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చడంలో మీరు గొప్ప కార్యాన్ని భుజాన వేసుకున్నారని మీ మంచి పనిని నేను అభినందిస్తున్నానని తెలిపారు

# బీఆర్ఎస్ మహిళా ఫ్లెక్సీలను చించిన అధికారులు..

### మియాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన....



మియాపూర్ వార్త మిర్రర్ : మహిళా దినోత్సవం రోజున మహిళలను అవమానపరిచేలా అధికారుల తీరుందంటూ సోమవారం మియాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మహిళా నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టారు. మహిళా దినోత్సవం రోజున శుభాకాంక్షలు తెలుపుతూ వేసుకున్న ఫ్లెక్సీలను తొలగించడం ఏంటంటూ ప్రశ్నించారు. ఒక మహిళా అధికారి మహిళ దినోత్సవాన ఫ్లెక్సీలు తొలగించేలా ఇచ్చిన ఆదేశాల వెనుక ఉన్నది ఎవరంటూ ప్రశ్నించారు. మిగతా పార్టీల ఫ్లెక్సీలను అలాగే ఉంచి కేవలం బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం కక్ష సాధింపు చర్యలేనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తమ విధులు తాము నిర్వర్తించాలని, కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నియోజక వర్గంలో అనేక సమస్యలున్నాయని, వాటిపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లెక్సీలా తొలగింపు పై మియాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న తమను పోలీసులు బలవంతంగా వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేయడమేంటి? ప్రజలకు నిరసనలు తెలిపే హక్కులు కూడా లేవా అంటూ ప్రశ్నించారు.కాంగ్రెస్ ఫ్లెక్సీలు అలాగే ఉంచుతారు, బీఆర్ఎస్ పార్టీవీ తొలగింపు




పై అధికారులు సమాధానం చెప్పే వరకు నిరసన విరంపజేసేది లేదంటున్నారు. పోలీసులు అందరిని సమంగా చూడాలని, కాంగ్రెస్ కోసమే పని చేయొద్దని, అధికారం ఎవరి సొంతం కాదు, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం అంటూ హెచ్చరించారు. నిరసనలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, నాయకులు పారునంది శ్రీకాంత్, రోజా దేవి, నరేందర్ యాదవ్, కార్తీక్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ కరాటే ఎంతో దోహదపడుతుంది

### ..మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్, కరాటే ఎంతో దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. ది ఇంటర్నేషనల్ హుయాన్ చుంగ్ నింజాస్ మార్షల్ ఆర్ట్స్ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ తెలంగాణ రాష్ట్రస్థాయిలో జగిత్యాల జిల్లా ధర్మపురిలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు,కరాటే ఛాంపియన్ షిప్ –2026 లో రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల సాత్విక్, ముక్కెర శ్రీచందన,గంగాధరి హన్సీత్, కండ్లపల్లి శశాంక్ చందోలి ప్రణీత, పెరుమండ్ల విహారిలు బంగారు పతకాలు,వేల్పుల సాత్విక్, యశోద సాహిత్య, పెరుమండ్ల విశ్వశ్రీలు వెండి పతకాలు, ఇంద్రాల చైత్రిక, వేల్పుల ప్రహర్షిత, స్తంభం నిత్యలు విద్యార్థులు బంగారు పథకం ప్రశంస పత్రం సాధించగా విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్, అడ్వకేట్ మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, కునారపు భూమేష్, వేముల రాము, కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ అర్జున్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

మియాపూర్ వార్త మిర్రర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026 సందర్భంగా మియాపూర్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలకు మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన నివాసితులు ఉత్సాహంగా హాజరయ్యారు. ముఖ్యంగా జేపీ నగర్, ప్రగతి ఎన్‌క్లేవ్, టీఎన్ నగర్, చిరంజీవి నగర్, ఆర్‌బీఆర్ కాలనీ, ఎస్ఆర్ ఎస్టేట్స్, సాయిరామ్ నగర్, శ్రీరంగపురం కాలనీ, అరవిందో కాలనీ, స్టాలిన్ నగర్, మయూరి నగర్, బీకే ఎన్‌క్లేవ్ మరియు నాగార్జున ఎన్‌క్లేవ్ ప్రాంతాల మహిళలు విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగీతం, రాజకీయాలు, ఆశా సేవలు, సామాజిక సేవ, బాలగోకుళం కార్యక్రమాలు, న్యాయ వృత్తి, ఫిట్‌నెస్ కోచింగ్, సోషల్ మీడియా, ఐటీ రంగం మరియు సమాజ సేవ వంటి విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది మహిళా ప్రతిభావంతులను శాలువాలతో సత్కరించి “మహిళా ప్రతిభా పురస్కారాలు” అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తమ ప్రతిభతో సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను అభినందిస్తూ, వారు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకి కాలనీ వాసులు అభినందించారు,ఈ సందర్భంగా అసోసియేషన్ మహిళలు మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ నిజమైన ప్రజా సేవకుడని ప్రశంసించారు. మహిళలకు గౌరవం, ప్రోత్సాహం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు , నివాసితులు ఎండి బాషా, భాస్కర్ రెడ్డి,



లోకేష్, కేశవ్, ప్రసాద్, రమేష్, శంకర్, రాణి, కవిత, శశి తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీమతి యలమంచి నవ్యశ్రీ గారు మరియు టీమ్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యత మరియు సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో విజయవంతంగా ముగిసింది.

# సేవా ప్రయాణంలో మరో మకుటం..

### యలమంచి ఉదయ్ కిరణ్‌కు ప్రతిష్టాత్మక “సేవా రత్న” అవార్డు ప్రదానం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ప్రముఖ సామాజిక కార్యకర్త, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ కి ప్రతిష్టాత్మకమైన “సేవా రత్న” అవార్డు ప్రదానం చేయబడింది. గచ్చిబౌలిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన “కమ్మ ఐకాన్ లెజెండరీ అవార్డ్స్ 2026” కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.ఎస్.వి. రామారావు చౌదరి డైరెక్టర్కమ్మ సంక్షేమ అభివృద్ధి సంస్థ,రాజకీయ విశ్లేషకులు,బండారు మనోహర్ నాయుడు ,అప్పసాని రాజేష్ , ముప్పా అంకమ్మ రావు చౌదరి ,కాకర్ల రంగనాథ్ పలువురు ప్రముఖులు

యలమంచి ఉదయ్ కిరణ్ కి “సేవా రత్న” అవార్డును ప్రదానం చేసి అభినందనలు తెలియజేశారు.సమాజ సాధికారత, ప్రజాసేవ మరియు నాయకత్వ రంగాల్లో ఆయన చూపుతున్న విశిష్ట సేవా దృక్పథం, నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్ సేవా కార్యక్రమాలను నిర్వాహకులు విశేషంగా ప్రశంసించారు.సేవా పథంలో పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు,సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యలమంచి ఉదయ్ కిరణ్ గతంలో కూడా పలు జాతీయ స్థాయి పురస్కారాలను అందుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి:

**గౌరవ డాక్టరేట్ పట్టా సామాజిక సేవలో విశిష్ట కృషికి గాను**

**సేవా రత్న నేషనల్ అవార్డు జి హెచ్ పి యు నుండి**

**అబ్దుల్ కలాం నేషనల్ సేవా రత్న పురస్కారం విశ్వ ఆర్ట్స్ & మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో**

**బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రెస్ వింగ్స్ క్లబ్ ద్వారా**

**ట్రస్ట్ నిర్వహిస్తున్న ముఖ్య సామాజిక సేవా కార్యక్రమాలు..**

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజ హితాన్ని లక్ష్యంగా పెట్టుకుని పలు సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతు అందరూ ప్రశంసలు అందుకుంటున్నారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ వ్యాప్తంగా వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు సమ్మర్ కూలింగ్ స్టేషన్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు మరియు జ్యామెట్రీ బాక్సుల పంపిణీ ద్వారా విద్యా సహాయం, వృద్ధాశ్రమాల్లో నివసించే వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు, ఉచిత వైద్య సలహాలు మరియు పరీక్షలతో మెగా మెడికల్ క్యాంపులు, అనాథాశ్రమాల్లో పిల్లలకు పోషకాహార భోజనాల పంపిణీ, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక అవసరాలకు అనుగుణమైన సామగ్రి పంపిణీ,



దివ్యాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు, యువతను ప్రోత్సహించేందుకు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం, సమాజంలో క్రీడలను ప్రోత్సహించేందుకు వాలీబాల్ కిట్లు మరియు క్యారమ్ బోర్డుల పంపిణీ, అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ, ఆర్థికంగా బలహీన వర్గాలకు బెడ్ షీట్‌ల పంపిణీ, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కూల్ ఫీజుల చెల్లింపు, క్యాలెండర్ విడుదల మరియు పంపిణీ కార్యక్రమాలు, మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు సన్మానాలు, గ్రేస్ అనాథాశ్రమంలో అన్నదానం కార్యక్రమం, నగర సేవలో ఉన్న 300 మందికి పైగా జి హెచ్ ఎం సి కార్మికులకు భోజన పంపిణీ, ప్రజా సంక్షేమం కోసం మియాపూర్ డివిజన్ వ్యాప్తంగా సమ్మర్ కూలింగ్ స్టేషన్స్ ఏర్పాటు, ఆరోగ్య సేవలు అందుబాటులో లేని వర్గాల కోసం ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఉదయ్ కిరణ్ స్పందన ఈ సందర్భంగా స్పందించిన యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..ఈ గుర్తింపు నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మేము చేపడుతున్న ప్రతి సేవా కార్యక్రమం వెనుక మా వాలంటీర్లు, మద్దతుదారుల సమిష్టి కృషి ఉంది. ఈ అవార్డు మాకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి పేదలు, అణగారిన వర్గాలకు అండగా నిలవడం నా ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు.సమాజ హితం కోసం నిరంతరం సేవలందిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ కి పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు మరియు అభిమానులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నవ్యశ్రీ, లావణ్య, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు. తదితరులు హాజరయ్యారు.



## మృతురాలి కుటుంబానికి ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి మార్చి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో సరోజమ్మ చనిపోవడం జరిగింది ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మానవత్వం చాటుకున్న మాధవరెడ్డి రాఘవచారి ఆంజనేయులు రవి హుస్సేన్ కేశవులు శాంతిరెడ్డి భీమయ్య వెంకటేష్ మహేష్ చారి రాజేష్ శ్రీనివాసరెడ్డి




## మెగా రైతుమేళా కార్యక్రమశీలో జగిత్యాల రైతులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9

హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు నిర్వహిస్తున్న మెగా రైతు మేళా కార్యక్రమానికి లో భాగంగా క్షేత్ర సందర్శన లొ పాల్గొనడానికి కోసం తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఎన్.సుమలత, అగ్రి హబ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ దివ్య శ్రీ, అల్లీపూర్ ఎఫ్ పి ఓ చైర్మన్ అత్తినేని శంకర్, పొలాస మాజీ సర్పంచ్ బి.శంకరయ్య లు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షేత్ర సందర్శన లో కోరమాండల్ వారు ఏర్పాటు చేసిన డెమో ప్లాట్స్, యంత్రాలు, యూనివర్సిటీ టెక్నాలజీ ను రైతు లు సందర్శించి హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ పి ఓ డైరెక్టర్ దేవేందర్ రావు, రైతులు కొప్పుల దేవయ్య, బత్తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బిరుదుల గంగారాం, ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఎఫ్ పి ఓ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని వినతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9

ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల నీలకంఠ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ దమ్మ గంగారెడ్డి మార్క్ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం అనుమతి కొరకు దరఖాస్తు చేయడం జరిగింది. జగిత్యాల రూరల్ మండలం లోని గుల్లపేట, చుట్టు పక్కల 8 గ్రామాల రైతులమైన మేము "నాబార్డ్ వారి సౌజన్యంతో " జగిత్యాల నీలకంఠ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ "ను స్థాపించడం జరిగింది. ఇప్పటి వరకు 500 మంది రైతులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. గుల్లపేట చుట్టుపక్కల గ్రామాల రైతులు దాదాపుగా 1000 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసియున్నారు. కావున మార్క్ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం మంజూరు చేసి 500 మంది సభ్యులు ఉన్న ఈ సంఘం బలోపేతానికి సహకరించగలరని మా యొక్క మనవి అని వినతి పత్రం లో పేర్కొన్నారు.



## కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9

జగిత్యాల జిల్లా రాయికల్ స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయికల్ లో గల కస్తూర్బా గాంధీ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు 14వ తారీఖు రోజున జరగబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో ఎస్.ఎల్.ఎన్ కంప్యూటర్స్ దాసరి రాజ గణేష్, మామిడిపెల్లి రమేష్, బొడగం రఘువిర్ రెడ్డి వారి సహకారశితో మా ట్రస్టు తరుపున ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి, ట్రస్ట్ ఫౌండర్ సందెల విక్రమ్, ట్రస్ట్ సభ్యులు అన్వేష్, సునీల్, విజయ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## బాసర సరస్వతి దేవి వద్ద పూజ చేసిన పెన్నులను పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9గురువులు శ్రీ సురేష్ ఆత్మరామ్ సంకల్ప బలంతో, తెలంగాణ శ్రీనివాస సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సైనికులకు కు గన్ను ఎంత ముఖ్యమో, విద్యార్థులకు పెన్ను అంతే ముఖ్యం నినాదంతో బాసర సరస్వతి దేవి వద్ద పూజ చేసిన పెన్నులను సోమవారం రోజు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల శ్రీనివాస సేవా సమితి ఇన్చార్జి డాక్టర్ కటకం శ్రీనివాస్, గట్టుపల్లి శ్రీనివాస్, మైతాపూర్ నుండి గరిపెల్లి శ్రీనివాస్, గంగుల శ్రీనివాస్, దేశవేని శ్రీనివాస్, గట్ల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్‌కు ప్రొఫెసర్ గా పదోన్నతి

### ఘనంగా అభినందనలు.......




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9

కరీంనగర్ పట్టణం లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల, సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో బోటనీ విభాగాధిపతి డా. తిరుకోవెల శ్రీనివాస్ కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ (సిఎఎస్) ద్వారా లెవల్14లో ప్రొఫెసర్గా పదోన్నతి పొందిన సందర్భంగా బోటనీ విభాగంలో ఆనందోత్సవాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో అసోసియేట్ ప్రొఫెసర్ నుండి ప్రొఫెసర్గా పదోన్నతులు మొదటిసారిగా అమలు కావడం విశేషమని అధ్యాపకులు పేర్కొన్నారు. డా. తిరుకోవెల శ్రీనివాస్ 1996 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి తన సేవలను ప్రారంభించారు. అనంతరం ఐదు సంవత్సరాలు జూనియర్ లెక్చరర్గా సేవలందించి, తరువాత డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా, అనంతరం అసోసియేట్ ప్రొఫెసర్గా సుమారు 15 సంవత్సరాల పాటు విద్యా సేవలను అందించారు. ప్రస్తుతం ఆయన ప్రొఫెసర్గా పదోన్నతి పొందడం కళాశాలకే కాక విద్యా రంగానికి గర్వకారణంగా నిలిచింది.విద్యా, పరిశోధన రంగాలలో ఆయన విశేష సేవలు అందించారు. ఇప్పటివరకు 110కిపైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని, 35 పేపర్ ప్రెజెంటేషన్లు, 45 పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు. అదేవిధంగా 5 ఆన్లైన్ పుస్తకాలు, 3 పాఠ్యపుస్తకాలు (యూజి అండ్ పీజీ స్థాయిలో) రచించారు. ఆయన రచించిన పుస్తకాలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఏఓయు), ఇంటర్మీడియట్ బోటనీ తెలుగు అకాడమీ వంటి విద్యా సంస్థలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలుగా ఉపయోగంలో ఉన్నాయి. అంతేకాకుండా కళాశాలలో ఆయన ఫ్యాకల్టీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, రూస ఇన్చార్జ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ( సి ఓ ఈ ) కోఆర్డినేటర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, బోటనీ విభాగాధిపతి వంటి అనేక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆయన బి ఆర్ ఎ ఓ యు నిపుణ వీడియో తరగతులు (నిపుణ) నిర్వహిస్తూ, రాష్ట్రంలోని ఆరు కంటే ఎక్కువ కళాశాలల బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా సేవలందిస్తున్నారు. డా. తిరుకోవెల శ్రీనివాస్ విద్యా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా 2022లో బెస్ట్ టీచర్ అవార్డు, రాజన్న సిరిసిల్ల జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు, బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డుతో పాటు జాతీయ స్థాయి అవార్డు కూడా అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ హాజరై డా. తిరుకోవెల శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి జి సి జి టి ఏ జనరల్ సెక్రటరీ డా. కె. సురేందర్ రెడ్డి, ఉప ప్రిన్సిపాల్స్ నితిన్ పాటక్, టి. రాజయ్య, బి ఆర్ ఏ ఓ యు కోఆర్డినేటర్ డా. సత్యప్రకాశ్, వివిధ విభాగాల హెడ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. బోటనీ విభాగ అధ్యాపకులు డా. రౌతు రాధాకృష్ణన్, డా. పడాల తిరుపతి, డా. ఎం.డి. తహేర్ హుస్సేన్, కె. కళాజ్యోతి, డా. బుంగా తిరుపతి, ఎ. స్వరూపా రాణి, మహమ్మద్ తాజుద్దీన్, పీజీ విద్యార్థులు పాల్గొని డా. తిరుకోవెల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధ్యాపకులు డా. తిరుకోవెల శ్రీనివాస్ భవిష్యత్తులో మరింత పరిశోధనలు చేసి విద్యా రంగానికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా రంజాన్ ఇఫ్తార్ పార్టీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 9: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని టిప్పు ఖాన్ మసీదు వద్ద ఘనంగా ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తీగుల్ల పద్మారావు గౌడ్, ప్రత్యేక అతిథిగా తీగుల్ల రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ జనరల్ సెక్రటరీ, తార్నాక డివిజన్ నాయకుడు జింకల మల్లేష్ ఈ ఇఫ్తార్ పార్టీకి స్పాన్సర్గా వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ యూనిట్ భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో గుడా అరుణ్ కుమార్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఐక్యత, సోదరభావం, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాజా పాషా, యాకూబ్ షరీఫ్, గుండెల్లి మధుకర్, ముజాహీద్, ఫయాక్, జాకర్, సబీర్, సలీమ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, స్పాన్సర్లు, వాలంటీర్లు మరియు హాజరైన అందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 9 : బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ టీకాను 14 ఏళ్ల వయస్సు గల బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం లాలాపేటలోని పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి తార్నాక డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్తిక చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.మార్కెట్లో దాదాపు రూ.4 వేల విలువ చేసే ఈ వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో కరోనా మహమ్మారి సమయంలో కూడా దేశ ప్రజలందరికీ భారతదేశంలో తయారైన వ్యాక్సిన్‌ను ఉచితంగా అందజేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రజారోగ్యంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు ఇది నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వరూప గౌడ్, కనికట్ల హరి, అనిత, సత్యవతి, ఉపేందర్ యాదవ్, కొన్నే సంపత్, మల్లి కంటి వీరన్న, వేణు యాదవ్ తదితర సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయశ్రీ, లాలాపేట ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లావణ్య, డాక్టర్ వందనతో పాటు వైద్య సిబ్బంది హాజరయ్యారు.

# పంచమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 09

ఆదివారం భానువాసరే ఫాల్గుణ మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి- స్వాతి, సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్, సాయిరాణి, పెద్ది శ్రీనివాస్, ఎలిమిళ్ల సత్యనారాయణ, శ్రీధర్, బాలే వెంకటేష్, ప్రవీణ్ కుమార్ -చైతన్య, మల్లేశం, అర్చకులు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

### ఏ సి పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి,



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 09

భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ), ఇన్సూరెన్స్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు నిత్యం ధరించే దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏ సి పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఎల్ఐసి చౌటుప్పల్ శాఖ ఏబీఎం సత్యనారాయణ,భాస్కర్ రావు, అరుణ,పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి ఎలికట్టె గురువారావు హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏసీ పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే సరైన విద్యా బోధన ఉంటుందని అన్నారు. ఏబీఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. పుర చైర్మన్ మోగుదాల పావని మాట్లాడుతూ.. దాతృత్వం లేనివారు పేద వాళ్ళు అవుతారని, కోట్లు సంపాదించిన సహాయం చేసే గుణం ఉండాలని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పాఠశాలలో అసౌకర్యాలు లేకుండా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణ శివకుమార్, కార్యక్రమ సమన్వయకర్త కూరెళ్ళ సత్యనారాయణ,భాస్కర్, నరసయ్య, రాంబాబు నాగమణి జానకి, హేమలత, మాధవరెడ్డి, భాగ్యశ్రీ, శ్రవణ్ కుమార్,జనార్దన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.